క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో పెద్దంపేట గ్రామస్తుల చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చందర్

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట గ్రామానికి చెందిన 50మంది మహిళలు శుక్రవారం బీఆర్‌ఎస్ అంతర్గాం మండల ప్రతినిధి ఆముల సరస్‌కుమార్ నేతృత్వంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్‌ఎస్ మూడోసారి అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్ రూ.400, పెన్షన్ల పెంపు తదితర పథకాలు సత్వరమే అమలు చేస్తామని పేర్కొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఆర్డీవో హనుమనాయక్

రామగిరి: అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని మంథని రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో హనుమనాయక్ అన్నారు. మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఆయన బూతుస్థాయి అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా, విశ్వసనీయంగా జరపాలని, ఎలాంటి ఒత్తిళ్లకు, ప్రలోబాలకు గురికాకుండా ప్రతి ఓటరు ఓటుహక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. బూతుస్థాయి గ్రామాల్లో వీధి నాటకాలు, బుర్రకథలు, సమావేశాలు ఏర్పాటు చేయిస్తూ ఓటర్లను చైతన్యం చేయాలని సూచించారు. సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి



శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులు

సుల్తానాబాద్: పెద్ద బతుకమ్మ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు. చెరువు వద్ద పారిశుధ్య కార్మికులు చేస్తున్న పనులను వారు శుక్రవారం పరిశీలించారు. మెట్ల వద్ద చదును చేయించడంతోపాటు, విద్యుద్దీపాలు, మెర్క్యురీ లైట్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

కోదండ రామాలయంలో గజ్జె పూజ



గోదావరిఖనిటౌన్: పట్టణంలోని శ్రీకోదండ రామాలయంలో శుక్రవారం నృత్యఖని డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో గజ్జె పూజ నిర్వహించారు. నిర్వాహకురాలు, అంతర్జాతీయ కూచిపూడి నృత్యకారిణి గుమ్మడి ఉజ్వల మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అంతరించి పోతున్న శాస్త్రీయ నృత్యాలను మళ్లీ యువతకు అందించాలనే ఉద్దేశంతోనే పదేళ్ల క్రితం ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పానన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎంతో మంది విద్యార్థులకు శిక్షణ, ప్రదర్శనలు ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇంజపురి పులేందర్, నాట్య గురువు మేదరి నర్సయ్య, గుమ్మడి నిర్మల, పెద్దులు, సంతోష్, సౌమ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంథని: మంథని, గుంజపడుగు, నాగారం విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో శనివారం ఉదయం 7 గంటల నుంచి 11 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ మల్లయ్య తెలిపారు. విద్యుత్ ఉపకేంద్రాల మరమ్మతు దృష్ట్యా అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నియామకం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లికి చెందిన బోడకుంట జనార్దన్‌ను బీజేపీ అంతర్గాం మండల అధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ నియామక ఉత్తర్వులు అందజేశారు.



జ్యోతినగర్: కుంకుమ పూజలు చేస్తున్న భక్తులు



ఎలిగేడు: సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత



కమాన్‌పూర్: సుభాష్‌నగర్‌లో..



జూలపల్లి: కాచాపూర్‌లో..



మంథని: హోమంలో పాల్గొన్న భక్తులు



గోదావరిఖనిటౌన్: కుంకుమ పూజలో భక్తులు



ఓదెల: కొమిరెలో కుంకుమపూజ



జ్యోతినగర్: నర్రాశాలపల్లెలో..



ధర్మారం: చండీహోమంలో పాల్గొన్న దంపతులు



సుల్తానాబాద్: శాస్త్రినగర్‌లో..

దుర్గాదేవి మండపాల్లో కుంకుమ పూజ

జ్యోతినగర్: దుర్గాదేవి నవరాత్రోత్సవాల సందర్భంగా అమ్మవారి సన్నిధిలో కుంకుమ పూజలు..అన్నదానాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీ, కృష్ణానగర్, నర్రాశాలపల్లె పలు ప్రాంతాల్లో కుంకుమ పూజలు నిర్వహించారు.
మంథని: మంథనిలోని పోచమ్మవాడ దుర్గాదేవి వద్ద మహాలక్ష్మి చండీహోమం నిర్వహించారు. జెడ్పీచైర్మన్ పుట్ట మధు–శైలజ దంపతులు దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.
కమాన్‌పూర్: మండలంలోని గ్రామాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, హోమాల్లో పాల్గొన్నారు.
ఎలిగేడు: మండలంలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు భక్తులకు సరస్వతీదేవిగా దర్శనమిచ్చారు.
జూలపల్లి: కాచాపూర్, జూలపల్లి, అబ్బాపూర్, కుమ్మరికుంటలో అమ్మవారికి పూజలు చేశారు.
ధర్మారం: ఎర్రగుంటపల్లి దుర్గామాత ఆలయంలో చండీహోమం నిర్వహించారు.
జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణ కాలనీసీ కృష్ణానగర్, నర్రాశాలపల్లె ప్రాంతాల్లో కొలువుదీరిన దుర్గాదేవి సన్నిధిలో కుంకుమ పూజలు నిర్వహించారు.
సుల్తానాబాద్: కేంద్రంలోని శాస్త్రినగర్ దుర్గామాత మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు. **గోదావరిఖనిటౌన్:** శారదానగర్‌లోని విశ్వహిందూ పరిషత్ భవనంలో కుంకుమ పూజ నిర్వహించారు.
ఓదెల: మండలంలో దుర్గామాత విగ్రహాల వద్ద కుంకుమపూజలు చేశారు.

ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదు

- ఆర్టీసీ అధికారుల తీరుపై జెడ్పీచైర్మన్ పుట్ట మధు అసహనం



ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జెడ్పీచైర్మన్ పుట్ట మధు

మంథని: మంథని ఆర్టీసీ డిపో పరిధిలోని భూములకు ఆ సంస్థ అధికారులు హద్దులు పెడుతున్న క్రమంలో సమీప ఇంటి నిర్మాణాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. గతంలో గ్రామపంచాయతీ అనుమతితో నిర్మించిన ఇళ్ల ఎదుట ప్రహరీ నిర్మిస్తున్నారని బాధితులు న్యాయపోరాటానికి దిగారు. విషయం తెలుసుకున్న జెడ్పీచైర్మన్ పుట్ట మధు శుక్రవారం అక్కడకు వెళ్లి బాధితులతో మాట్లాడారు. అనంతరం ఆర్టీసీ అధికారులను తప్పుపట్టారు. అనేక ఏళ్ల క్రితమే గ్రామపంచాయతీ నుంచి స్థానికులకు హద్దులు కేటాయించారని, ఆనాడు ఇంటి నిర్మాణాలు జరుగుతున్న క్రమంలో ఆర్టీసీ అధికారులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. 'ఒక పేదవాడు ఇల్లు నిర్మించుకుంటే సహకారం అందించాల్సింది పోయి ఈనాడు హద్దుల పేరుతో ఇబ్బందులు పెడుతారా' అంటూ ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు అనుమతి ఇచ్చిన వారిపై ఫిర్యాదు చేయాలని, సంస్థ భూములకు సంబంధించి రికార్డులతో మున్సిపల్, రెవెన్యూ, ఆర్ అండ్‌బీ అధికారులతో కలిసి సర్వే చేసుకోవాలన్నారు. ఎన్నో ఏళ్లుగా దళితులు భూములు కొనుక్కొని ఇళ్లు నిర్మించుకొని నివసిస్తున్నారని ఆర్టీసీ అధికారులు స్థలం సంస్థదని ప్రహరీ కట్టడానికి ప్రయత్న చేయడం సరికాదని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని ఆర్టీసీ డిపో వద్ద దళితులు చేస్తున్న శాంతియుత న్యాయ పోరాటానికి ఆయన సంఘీభావం తెలిపారు.

సంక్షిప్త వార్తలు

✦ క్రికెట్ పోటీలు ప్రారంభం

పాలకుర్తి: మండల కేంద్రంలో శుక్రవారం గ్రామస్థాయి క్రికెట్ పోటీలను సర్పంచ్ దుర్గం జగన్ ప్రారంభించారు. తన తండ్రి దుర్గం పోచమల్లు స్మారకార్థం మూడేళ్లుగా ఏటా దసరా పండుగ సందర్భంగా సర్పంచ్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన పోటీల్లో మొత్తం ఏడు జట్లు పాల్గొన్నాయి. శనివారం విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందని తెలిపారు. ఉపసర్పంచ్ మాదాసు సతీశ్ పాల్గొన్నారు.

✦ గ్యారంటీ పథకాలపై ప్రచారం

పాలకుర్తి: మండలంలోని కన్నాల గ్రామ పంచాయతీ పరిధి రజీవ్‌కాలనీలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై స్థానిక నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్ మంథని అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును గెలిపించాలని కోరారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి, జీడీనగర్ సర్పంచ్ సమ్మయ్య, నాయకులు మేకల అనిల్, మహ్మద్ ఇబ్రహీం, సంతోష్, తిరుపతి, అంజయ్య, కుమార్ పాల్గొన్నారు.

✦ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

యైటింక్లయిన్‌కాలనీ: వెంకట్రావుపల్లి గ్రామ పంచాయతీ పరిధి కేకేనగర్‌కు చెందిన బుర్ర ముత్యాలుగౌడ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు గోదావరిఖని టూటౌన్ పోలీసులు శుక్రవారం తెలిపారు. టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం వెంకట్రాపల్లి కేకేనగర్‌కు చెందిన కండె లక్ష్మయ్య అనే పారిశుధ్య కార్మికుడు గ్రామంలోని మురికి కాలువలను శుభ్రం చేస్తున్నాడు. 19న పంచాయతీ కార్యాలయానికి గ్రామ ప్రత్యేక అధికారిని కలవడనికి లక్ష్మయ్య వెళ్లాడు. అక్కడే ఉన్న గ్రామానికి చెందిన బుర్ర ముత్యాలుగౌడ్ లక్ష్మయ్యను కులం పేరుతో దూషిస్తూ దాడి చేశాడు. ముత్యాలుగౌడ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ పేర్కొన్నారు.

✦ కాంగ్రెస్ కాలనీ బీసీ సెల్ అధ్యక్షుడిగా రాజేశం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీకి చెందిన మేరుగు రాజేశంను కాంగ్రెస్ కాలనీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడిగా నియమించినట్లు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రకటించారు. ఈమేరకు శుక్రవారం నియామక పత్రం అందజేశారు.

✦ జేఎన్టీయూ కళాశాలలో సరస్వతీ పూజ

రామగిరి: జేఎన్టీయూ కళాశాలలో శుక్రవారం దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సరస్వతీ అలంకరణలో భాగంగా ప్రాంగణంలో ఉన్న సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఆచార్యులు విజయసారథి, ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

✦ సకల జనుల సంక్షేమమే ధ్యేయం

రామగిరి: సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ మేనిఫెస్టో ఉందని బీఆర్‌ఎస్ మండల నాయకులు అన్నారు. మండలంలోని లద్నాపూర్ గ్రామంలో శుక్రవారం ఇంటింటా తిరుగుతూ బీఆర్‌ఎస్ మేనిఫెస్టో పంపిణీ చేశారు. గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మల అశోక్, సర్పంచ్ బడికల విజయ, ఎంపీటీసీ మేడగోని ఉమ, మండల అధ్యక్షుడు శెంకేశి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, కుమార్‌యాదవ్, శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు.

✦ సొంతగూటికి ఆడెపు రాజేశం

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎఫ్‌సీఐ ఎల్కలపల్లిగేట్ గ్రామానికి చెందిన ఆడెపు రాజేశం బీఆర్‌ఎస్‌లో ప్రాధాన్యం లోపించడంతో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. అధికార పార్టీ నాయకులు సంప్రదించడంతో శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎల్కలపల్లి మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాలకు మేలు



కండువా కప్పుతున్న ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లిరూరల్: సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అన్నివర్గాల ప్రజలకు మేలు కలుగుతుందని, కాంగ్రెస్ వాళ్లు చెప్పే మోసపూరిత మాటలు నమ్మొద్దని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లిలో శుక్రవారం ముత్తారం, సుల్తానాబాద్ మండలం కనుకుల తదితర గ్రామ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. సర్పంచ్ ఎద్దు కుమార్ నాయకులు శ్రీనివాస్ ఉన్నారు.

ఇంటింటా ప్రచారం..

పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్, బొంపల్లి, అందుగులపల్లి, పెద్దకల్వల తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నాయకులు కడారి కొమురేశ్, సలేంద్ర రాములు, అంజయ్య, కల్వల రాజేశం పాల్గొన్నారు.

కనుల పండువగా సహస్ర దీపోత్సవం



దుర్గామాత వద్ద దీపోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని రాణి రుద్రమదేవి సర్కిల్ చౌరస్తా ఏరియాలో నెలకొన్న దుర్గామాత వద్ద శుక్రవారం మహిళలు సహస్ర దీపోత్సవం కనుల పండువగా నిర్వహించారు. స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో ఆకట్టుకున్న బొమ్మల కొలువు



జ్యోతినగర్: దసరా ఉత్సవాల్లో భాగంగా బొమ్మల కొలువు శుక్రవారం రాత్రి నిర్వహించారు. పర్మనెంట్ టౌన్‌షిప్‌లోని దీప్తి మహిళా సమితి భవన్‌లో అధ్యక్షురాలు చిన్మయదాస్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎన్టీపీసీ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని అన్నారు. బొమ్మల కొలువులో ప్రధానమైన బొమ్మల కొలువు, దశావతారం, భారతదేశంలోని వివిధ రాష్ట్రాల దసరా ఉత్సవాలు, ఆదిలాబాద్ జిల్లా బంజారాల తీజ్ ప్రధానమైనవి ఉన్నాయి. సాంస్కృతిక కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి సభ్యులు, బాల భవన్ చిన్నారులతో ప్రదర్శించిన భజన, నృత్యాలు ఆకట్టుకున్నాయి.

రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలి



ఓటు అభ్యర్థిస్తున్న పుట్ట మధు

మంథని: రానున్నఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని, ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించి ఆదరించాలని బీఆర్‌ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు కోరారు. ఎన్నికల సెంటిమెంట్ ఆలయంగా పేరున్న మంథని మండలం కన్నాల వేంకటేశ్వర స్వామి ఆలయంలో బీఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టో, నామినేషన్ పత్రాలతో బీఆర్‌ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటా తిరుగుతూ బీఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తున్నాయంటేనే ఇతర పార్టీలు ఒక ఆటలాగా భావిస్తాయని, కానీ సీఎం కేసీఆర్ మాత్రం ఎన్నికలు ప్రజల ఆకలి తీర్చేవని భావిస్తారని అన్నారు. మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, జెడ్పీటీసీ తగరం సుమలత పాల్గొన్నారు.

బహుజనుల ఆడబిడ్డగా ఆశీర్వదించండి



ఓటు అభ్యర్థిస్తున్న దాసరి ఉష

కాల్వశ్రీరాంపూర్: బహుజనుల బిడ్డగా తనను ఆశీర్వదించాలని కోరుతూ బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ అభ్యర్థి దాసరి ఉష ప్రజలను కోరారు. మండలంలోని మంగపేట గ్రామంలో శుక్రవారం ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. ప్రజలను ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఎస్పీ అధికారంలోకి వస్తేనే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. జిల్లా నాయకుడు రియాజ్, మండల అధ్యక్షుడు కుమ్మరికుంట రవికుమార్, మహిళా అధ్యక్షురాలు శారద, నాయకులు బీరం రవి, సందీప్, రాజు, శ్యామల, సుమలత, అశోక్, వెంకట్, అఖిల్ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీఎస్పీనే ఆదరించండి

పెద్దపల్లిరూరల్: వచ్చే ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గం నుంచి బీఎస్పీ అవకాశం కల్పించాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. పెద్దపల్లిలో శుక్రవారం పలు పార్టీలకు చెందిన నాయకులు బీఎస్పీలో చేరారు. నాయకులు రమేశ్, సదయ్య, ప్రవీణ్, అజయ్, శంకర్, హరీశ్, రాకేశ్, వెంకటేశ్, అరవింద్, కిరణ్, వెంకటేశ్, నర్సయ్య, చంద్రశేఖర్, మధు, అనిల్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే బీఆర్‌ఎస్ లక్ష్యం



ఓదెల: ప్రచారం చేస్తున్న ప్రశాంత్‌రెడ్డి



సుల్తానాబాద్: ప్రచారంలో నాయకులు

ఓదెల: పేదల సంక్షేమం కోసమే బీఆర్‌ఎస్ పనిచేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తనయుడు దాసరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఓదెల మండలం పిట్టలఎల్లయ్యపల్లెలో శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ యూత్‌మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, బీఆర్‌ఎస్ నాయకులు పెండం శ్రీకాంత్, శేఖర్, పిట్టల అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంటింటా బీఆర్‌ఎస్ ప్రచారం

కమాన్‌పూర్: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను ఆదివరాహస్వామి ఆలయంలో పూజలు చేసి ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎంపీపీ రాసకొండ లక్ష్మి పాల్గొన్నారు.

దాసరికి మద్దతు ఇవ్వండి

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని కాట్నపల్లిలో శుక్రవారం సర్పంచ్ మోరపెల్లి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ యవజన నాయకులు తాళ్లపల్లి మనోజ్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

పెద్దపల్లి మండలంలో..

పెద్దపల్లిరూరల్: నామినేషన్ల పర్వం ఇంకా మొదలు కాకముందే ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు బీఆర్‌ఎస్ నాయకులు. పెద్దపల్లి మండలం బొంపల్లిలో ఇంటింటి ప్రచారం చేసేందుకు వెళ్లిన పార్టీ నాయకులు బోళ్లు తోముతున్న మహిళ వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

సుల్తానాబాద్: ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మాజీ జెడ్పీటీసీ ఐల రమేశ్ అన్నారు. పట్టణంలోని గాంధీనగర్‌తో పాటు పలు కాలనీలలో బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నాయకులు పల్లా సురేశ్, ఖలీమ్, పసెడ్ల సంపత్, రవీందర్, నరేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయరమణారావు

జూలపల్లి: బీఆర్‌ఎస్ నాయకులు, ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లతో పాటు వడ్కాపూర్, కాచాపూర్, కీచులాటపల్లె, బాలరాజుపల్లెకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే విజయరమణరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వడ్కాపూర్ గ్రామానికి చెందిన ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు, డైరెక్టర్లు కల్వల అంజయ్య, ఎం.శ్రీనివాసరావు, వెంకట్రావుపల్లె మాజీ సర్పంచ్ దుగ్యాల శ్యాంరావు, వార్డుసభ్యులు మనోహర్‌రావు, బాసినేని రాజేశ్వర్‌రావు, కీచులాటపల్లె మాజీ ఉపసర్పంచ్ కొత్త శ్రీనివాస్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పడాల నర్సింగం, బాలరాజుపల్లె వార్డుసభ్యులు రేచవేని సతీశ్, నాయకులు కొల్లూరి మహేశ్, వడ్కాపూర్ విద్యాకమిటీ మాజీ అధ్యక్షుడు చెన్నమనేని విద్యాసాగర్, టీఆర్‌ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుడు మాంకాలి మొండయ్య, కాచాపూర్ వార్డు సభ్యులు పూరెల్ల అంజయ్య, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు బట్టు చంద్రయ్య కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.



అకాడ శిక్షణ ప్రారంభం

కోల్‌సిటీ: గోదావరిఖని విద్యానగర్‌లో దసరా కోసం ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలు, ప్రదర్శనలు ఇవ్వడానికి అకాడ వస్తాదులు, కళాకారులు కసరత్తు చేస్తున్నారు. జై భారత్ హనుమాన్ అకాడ వస్తాదు మచ్చ శంకర్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక శిక్షణను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గురువారం రాత్రి ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, 28వ డివిజన్ కార్పొరేటర్ పులేందర్, వస్తాదులు శంకర్, సమ్మయ్య, శ్రీని వాస్, విశ్వాస్, నవీన్, ప్రశాంత్, శిరీష పాల్గొన్నారు.